
నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
5 డిసెంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



## వైసిపి కట్టడికి.. మహాకూటమి ఏర్పాటుకు

# శ్రీకారం..!!



- ఏపీలో తెలంగాణ వ్యూహం
- ప్రజా బహుళయంలోకి లీకులు
- బిజెపి మినహా టిడిపి జనసేన వామపక్షాలు
- నర్మగర్భంగా కాంగ్రెస్ సహకారం

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

వ్యూహాలు మారుతున్నాయి. తెలంగాణ వ్యూహాన్ని ఆంధ్రలో అమలు పరచడానికి అమలు చేయడానికి వ్యూహ రచన కొనసాగుతోంది. తెలంగాణలో తెలంగాణలో ఉన్న రాజకీయ రాజకీయ పరిస్థితులు ఆంధ్రప్రదేశ్లో లేవన్న భావనతో మరో ఆలోచనకు ప్రధాన ప్రతిపక్షం టిడిపి తెరతీస్తోంది. బలంగా ఉన్న వైసిపి ని ఢీ కొట్టాలంటే అందరూ కలిసికట్టుగా మహాకూటమిగా ఏర్పడితేనే ఓడించగలమన్న భావన ప్రతి పార్టీలో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఫలితాలను అక్కడ చేపట్టిన వ్యూహాలను ఇక్కడ అమలుపరిచి సత్ఫలితాలను పొందాలని టిడిపి భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో టిడిపి జనసేన కలిసి పోటీ చేస్తాయని వెల్లడించినప్పటికీ తెలంగాణలో జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లో కుప్పకూలిన నేపథ్యంలో ఇతరలో కూడా జనసేన పరిస్థితి ఏ విధంగా ఉంటుందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే జనసేన ప్రభావం తూర్పు, వెస్ట్ గోదావరి జిల్లాలలో అధికంగా ఉంటుందని భావిస్తున్న టిడిపి ఆ జిల్లాలోనే అధికంగా సీట్లు ఇచ్చి మిగిలిన ప్రాంతాల్లో కాపు సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఒక్కో సీటు ఇవ్వాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా,జనసేన టిడిపి కూటమి ఖరారు అయినప్పటికీ కూటమికి ఇంకా బలాన్ని చేకూరాలంటే వామపక్షాలతో జతకట్టాలని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో వామపక్షాల ప్రభావం అంతగా లేనప్పటికీ అధికార పార్టీకి ఎక్కడ కూడా చోటు ఇవ్వకూడదు అన్న భావనతో వామపక్షాలను కలుపుకొని పోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఈ నాలుగు పార్టీలు ఒకటైనప్పటికీ బీజేపీ బీజేపీకి మాత్రం దూరంగా ఉండాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కి పరోక్షంగా మద్దతు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో తమకు పరోక్షంగా కాంగ్రెస్ మద్దతు **మిగతా 3వ పేజీలో**

# ముంచుతున్న మిచౌంగ్





- జిల్లాల్లో ఈదుర గాలులు, భారీ వర్షం
- నిజాంపట్నం వద్ద తీరం దాటే అవకాశం
- పంటలకు అపార నష్టం
- తడిసి ముద్దవుతున్న వరి పంట
- ఆనందోళనలో అన్నదాతలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మిచౌంగ్ తుపాను తీవ్ర తుపానుగా బలపడింది. దీని ప్రభావం వల్ల ఆదివారం రాత్రి నుండి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వర్షాలు ఈదురు గాలులు వీస్తున్నాయి. ఈదురుగాలులు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంధాటికి కోతకు వచ్చిన వరి పంట నేల

**మిగతా 3వ పేజీలో**





### పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్

## జక్కా శ్రీనివాసరావు మృతి

### కసుకర్రులో విషాద ఛాయలు

**పొన్నూరు మేజర్ న్యూస్**

పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, భారత్ జోడో యాత్ర విజయవాడ పార్లమెంట్ కోఆర్డినేటర్, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, క్రీడాకారులకు గురువు ,అజాతశత్రువు జక్కా శ్రీనివాసరావు ఇకలేరు అనే వార్త అందరికీ ద్రిగ్బ్రంతికి గురిచేసింది.ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎందరినో వెన్నుతట్టి ప్రోత్సహించిన వ్యక్తి, మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని, మెగాఫ్యామిలీ ఫ్యాన్స్ తరపున ఏ కార్యక్రమం చేసిన అయన సలహాలు, సూచనలు ఇచ్చేవారని అభిమానులు కన్నీటిపర్యంత మవుతున్నారు. జక్కా శ్రీనివాసరావు లేడనే వార్తజీర్ణించుకోలేక పోతున్నాం. దీంతో పొన్నూరు మండలం కసుకర్రు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. క్రీడాకారుడిగా, రాజకియ నాయకుడిగా అనునిత్యం కసుకర్రు గ్రామ అభివృద్ధికి పాటుపడిన మనిషి ఈరోజున మనముందు లేకపోవడం దురదృష్టకర మనీ ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పలువురు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు **మిగతా 3వ పేజీలో**

# డా.కొణిజేటి రోశయ్య అందించిన సేవలు వెలకట్టలేనివి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు డా.కొణిజేటి రోశయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని సత్తెన పల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. స్వర్గీయ డా.కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘము, ఇతర సంఘాల అధ్వర్యంలో గాంధీ చౌక్ లో ఉన్న గాంధీ బొమ్మల వద్ద ముందుగా డా.కొణిజేటి రోశయ్య చిత్రప టానికి పూలమాలను ఛాంబర్ అధ్యక్షులు చల్లంచర్ల, 24 వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ లు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చల్లంచర్ల మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్ గా విశిష్ట సేవలందించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ కొణిజేటి రోశయ్య అని అన్నారు. అచ్యుత శివప్రసాద్ మాట్లాడుతూ... కొణిజేటి రోశయ్య నాటి రాజకీయాల్లో అపర చాణక్యుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ లో ఎక్కువ సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తే కాక, విలువతో కూడిన రాజకీయాలను రోశయ్య చేయటమే కాక, నేటి తరం యువత రాజకీయాల్లోకి రావాలి అనుకొనే వారికి రోశయ్య రాజకీయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అని పిలుపునిచ్చారు. ఆ.వో. పా నాయకులు దివ్వెల శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ఆర్య వైశ్య మహాసభ దినది నాభివృద్ధి చెందటంలో ముఖ్య భూమిక పోషించిన ఘనత రోశయ్యకే దక్కిందని, అంతేకాకుండా గ్రామీణ ప్రాంతము నుంచి వచ్చి రాజకీయాల్లో దినదినాభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలకు ఎదిగిన మహో న్నత వ్యక్తి రోశయ్య అని అన్నారు. ఇంకా పలువురు వక్తలు రోశయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కొత్త రామకృష్ణ, చలివేంద్ర సంఘము గౌరవ అధ్యక్షులు జమిలి రాధాకృష్ణ మూర్తి, సహాయ కార్యదర్శి కొత్తూరి విశ్వేశ్వరరావు, కమిటీ సభ్యులు చిలకల శ్రీనివాసరావు, అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ మాజీ సభ్యులు, సంఘ%శీ% రాష్ట్ర నాయకులు దేవతి సుబ్బారావు, సేవా సమితి కోశా ధికారి మద్ది వెంకటేశ్వరరావు, తోమండ్రు సురేష్, నోముల సుబ్బారావు, పెరుమాళ్ళ సాంబశివరావు, మట్టా సుబ్రమణ్యం ,తల్లం పుల్లారావు, దివ్వెల సతీష్ కుమార్, కొత్త శ్రీనివాసరావు, దేవతి సుబ్బారావు, నిదమానూరి రమేష్ పాల్గొన్నారు.

## మాల ధారణ స్వాములకు అన్న ప్రసాదం



విజయపురిసౌత్, మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో మాల ధారణ వేసుకున్న 500 మంది అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, భవాని స్వాములు, బ్రహ్మంగారి స్వాములు, దత్తాత్రేయ స్వాములకు ఎంపీపీ బూడిద మంగమ్మ కుమారులు బూడిద శ్రీనివాసరావు, బూడిద సైదులు అయ్యప్ప మాల వేసుకున్న సందర్భంగా దంపతులతో సహా స్వాములకు అన్న ప్రసాదం చేశారు. ఇలా ప్రతి సంవత్సరం వారు దీక్ష తీసుకున్న స్వాములకు సద్ది పెడతారు అనంతరం అన్న ప్రసాదం తీసుకున్న స్వాములందరూ దంపతులకు ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ హోంగార్డ్ అర్జున్ దంపతులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో 35 కుటుంబాలు చేరిక



వినుకొండ, మేజర్‌న్యూస్: మండలం లోని శివాపురం గ్రామానికి చెందిన 35 కుటుంబాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను అధ్యక్షతన జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ నియోజకవర్గ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగశ్రీను మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని , అందరూ కలిసికట్టుగా జనసేన మరియు తెలుగుదేశం పార్టీలను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నాగ శ్రీను ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శివాపురం గ్రామ నాయ కులు, కార్యకర్తలు వినుకొండ మండల అధ్యక్షులు పట్టణ నాయకులు అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాహనాలు పంపిణి



నరసరావుపేట, మేజర్ న్యూస్: బ్యాంక్ ల సౌజన్యం తో లబ్ధిదారులకు సబ్సిడీ పై వాహనాలు అందించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములో గతంలో జరిగిన నవొదయం కార్యక్రమం లో దరఖాస్తు చేసుకొన్న క్రోసూరు మండలం, ఎర్రబాలెం గ్రామానికి చెందిన ఎకోలు రతన్ బాబు కు 45 శాతం సబ్సిడీతో గుంటూరు కోటక్ మహేంద్ర బ్యాంక్ సౌజన్యం తో జగనన్న బడుగు వికాసం క్రింద పది లక్ష విలువైన (బడా దోస్త్)వాహనాన్ని లబ్ది దారునకు జిల్లా కలెక్టర్ అందచేసారు. అదేవిదంగా పిడుగురాళ్ళ మండలం , తుమ్మల చెరువుకు సంబందించిన దర్శి మనీష్ కు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, తుమ్మల చెరువు , సౌజన్యంతో 26 లక్షల విలువైన ఇన్నోవా వాహనాన్ని జగనన్న బడుగు వికాసం క్రింద జిల్లా కలెక్టర్ అందచేసారు. ఈ కార్యక్రములో డి.ఆర్.డి.ఎ పి.డి బాలూ నాయక, సంఘీక సంక్షేమ శాఖ అదికారి ఓబుల నాయుడు, నవోదయం కో-ఆర్డినేటర్ సంజీవరావు, యల్.డి.యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "నాగులు"కి నివాలర్పించిన "జేబీపీ" నాయకులు..!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: మండలం లోని కంకణాలపల్లి గ్రామానికి చెందిన తలతోటి నాగులు సోమవారం అనారోగ్యంతో మృతి చెందటం తో ఆయన భౌతికకాయాన్ని జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబిపి)పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ సందర్శించి నివాళులర్పించారు. దళిత ఉద్యమాలలో నాగులు చురుకుగా పాల్గొంటూ బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా నిలబడి పోరాడేవారని కొనియాడారు. నాగులు మృతి వారి కుటుంబానికి, సమా జానికి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం నాగులు భౌతికకాయానికి పలువురు పూల మాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు జడ కమల్ కుమార్, మాలే పద్మారావు, దాసరి వెంకటేశ్వర్లు, మాలపాటి దేవరాజ్, మహంకాళి వెంకట్రావ్ తదితరులున్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి



నరసరావుపేట మెజర్ న్యూస్: గంటసాల వెంకటేశ్వర రావు జయంతి సందర్బంగా సోమవారం జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి స్థానిక నరసరావుపేట పల్నాడు బస్టాండ్ వద్ద ఉన్న పల్నాడు కళాక్షేత్రం లో ఏర్పాటు చేసిన వేదుకలలో పాల్గొని గంటశాల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు . ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ పొన్న పాటి ఈశ్వర రెడ్డి , కళా క్షేత్రం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ లు పెంచాలి: సీపీఐ



వినుకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగుల కు ప్రస్తుతం ఇస్తున్న 2750 రూపాయలను 6000గా పెంచి ఇవ్వాలని వికలాంగులకు ఇస్తున్న 3000 రూపాయలను 7 వేల రూపాయలుగా పెంచి ఇవ్వాలని సిపిఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని హనుమాన్ నగర్ లో నా సచివాలయం పరిధిలోని అర్జీదారులతో సచివాలయ కార్యదర్శి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విపరీతంగా పెరిగినటువంటి సామాన్య మానవుడు వాడుకునే నిత్యవసర సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ప్రభుత్వం పెంచిన అనేక రకాల వస్తువుల ధరలు ఈ నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లు పెన్షన్ దారులకు ఏమాత్రం సరిపోవటం లేదని వృద్ధాప్యం పైబడి అనేక రోగాల బారిన పడుతున్న వృద్దులు భార్య భర్త ఇప్పుడు ఇస్తున్న పెన్షన్తో జీవించడం చాలా కష్టతరంగా మారిందని కావున ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు తదితరులకు 6000 రూపాయలు గాను వికలాంగులకు 7000 రూపాయలు గాను పెంచి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని ఎవరైతే ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటున్నారు వారందరూ కూడా పెన్షన్ పెంచి ఇవ్వాలని సచివాలయంలో అధికారికి అర్జీలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎ. పవన్ కుమార్, కె. మల్లికార్జున, మక్కెనరాధ, పద్మావతి, పేరమ్మ, దేవి, పద్మ, రవణ, వెంకటలక్ష్మి, సుధారాణి, భారతి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి విరాళం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : పెదకూరపాడు మండలంలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ పాఠశాల పూర్వ విద్యార్థి పి.నాగేశ్వర రావు 10116రూల విరాళంను సోమవా రం హెచ్.ఎంకు అందజేశారు. భవిష్యత్తులో పాఠశాల లో గ్రీనరి అభివృద్ధికి అవసరమైన మొక్కలను అంది స్తామని ఈ సందర్భంగా నాగేశ్వర రావు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కృషి అభినంద నీయమని, పాఠశాలలో అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని ప్రధానోపాధ్యాయులుఅన్న పురెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఈ కార్యక్ర మంలో పిసి చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రికెట్ బుకీలను అరికట్టాలి



వినుకొండ, మేజర్‌న్యూస్: యువకుల ప్రాణాలతో చెలగాట మాడు తున్న క్రికెట్ బుకీల పై ప్రభుత్వంచట్ట పరమైన చర్యలు తీసుకోవాలి అని వినుకొండ తాసిల్దార్ కి కరపత్రా న్ని ప్రజా సంఘాలు అందించడం జరిగింది. తాసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్రికెట్ బెట్టింగును విను కొండ ప్రాంతంలో అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుం టామని, స్థానిక పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. పిడియం రాష్ట్ర నాయకులు వై వెంక టేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యో గులు బాధితుల సంఘం కన్వీనర్ సురభి వెంకటేశ్వర్లు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ క్రికెట్ మాయ లో పడి యువకులందరూ ఆస్తులు కోల్పోయి రోడ్డున పడి బుకిల ఒత్తిడితో రాష్ట్రవ్యాప్తంగా చాలామంది నవ యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, 6 నెలల క్రితం స్థానిక హనుమాన్ నగర్లో ఒక యువకుడు 30 లక్షల వరకు బెట్టింగ్ లో పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు, ఇంకా అనేకమంది ఈ ప్రాంతంలో చనిపోయారు, అందువలన ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకొని ఆన్లైన్ క్రికెట్ ను ఆపివేసి క్రికెట్ బుకీ లను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు .

## 'మి చాంగ్ తీవ్ర తుఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

పెదకూరపాడు మేజర్ న్యూస్: మిషాంగ్ తీవ్ర తుఫాను దృష్ట్యా పెదకూరపాడు మండలంలోని లోత ట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తాసిల్దార్ తెలియజేశారు. వాగులు పొంగి వరద నీరు రోడ్డుపైగా ప్రవహించే చోట ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మరియు ఈదురుగా లులు 110 కిలోమీటర్ల వేగంతో వీస్తున్న దృష్ట్యా చెట్లు కింద మరియు విద్యుత్ స్తంభాల ప్రక్కన ఎవరూ ఉండవద్దని మరియు తుఫాను దృష్ట్యా మండలంలోని ప్రజలకు ఏమైనా ఆపద సంభవించిన ఎడల మీ స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియపరచవల సినదిగా సూచించారు.

# ముంచుతున్న మిచౌంగ్

(మొదటి పేజీ తరువాయి)

వాలిపోయింది. అన్నదాతలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. చేతికి వచ్చిన పంట కళ్ళముందే వర్షం ధాటికి సర్వ నాశనం కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని ప్రభావం వల్లప్రస్తుతం కోస్తాంధ్ర తీరానికి ఆనుకొని ఇది కదులుతోంది. మంగళవారం ఉదయం మచిలీపట్నం–బాపట్ల మధ్య నిజాంపట్నానికి సమీపంలో 'మిచౌంగ్' తీరం దాటనుంది. తీరాన్ని దాటే సమయంలో 110 కి.మీ. వేగంతో భారీ ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ (ఐఎండీ) పేర్కొంది. తీరం దాటేంత వరకూ కోస్తాంధ్ర తీరప్రాంతానికి సమాంతరంగా సముద్రంలో 'మిచౌంగ్' కదలనుంది. ప్రస్తుతం గంటకు 10 కి.మీ. వేగంతో తుపాను కదులుతోంద నీ వాతావరణ హెచ్చరిక కేంద్రం చెప్పింది. ఈ తుఫాన్తీరాన్ని దాటిన తర్వాత.. ఎక్కువ ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం చెన్నైకి 90 కి.మీ., నెల్లూరుకు 120 కి.మీ., మచిలీపట్నం, బాపట్ల తీరాలకు 300 కి.మీ. దూరంలో 'మిచౌంగ్' కేంద్రీకృతమైంది. నిజాంపట్నం వద్ద తీరాన్ని దాటిన తర్వాత తీవ్రతుపాను నుంచి తుపానుగా బలహీనపడే అవకాశం ఉంది. తీరాన్ని దాటిన అనంతరం తెనాలి, గుంటూరు విజయవాడ మీదుగా కదలనుంది. మంగళవారం అర్ధరాత్రికి మరింత బలహీనపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయి. తీవ్ర తుపాను కోస్తాంధ్ర తీరానికి అత్యంత చేరువగా రావటంతో రాయలసీమ, కోస్తాంధ్ర జిల్లాల్లో తీవ్ర ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ వర్షాలు, గాలులతో తుపాను విరుచుకుపడే అవకాశం ఉందని తెలిపింది. తీరప్రాంతాల్లో అలజడి ఇప్పటికే తిరుపతి, నెల్లూరు తీరప్రాంతాల్లో తీవ్రస్థా యిలో అలజడి నెలకొని భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు పడనున్నట్లు పేర్కొంది.

**తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతి భారీ వర్షపాతం నమోదవుతుంది**

తీవ్ర తుపాను మిచౌంగ్ ప్రభావంతో గడచిన 24 గంటల్లో తిరుపతి, మరికొన్ని కోస్తా జిల్లాల్లో నెల్లూరు జిల్లాల్లో అతి భారీ వర్షపాతం నమోదైంది. తిరుపతి పూలతోట వద్ద 30 సెం.మీ., తిరుపతి జిల్లా అల్లంపాడు వద్ద 26 సెం.మీ., నెల్లూరులో 25.4 సెం.మీ వర్షపాతం, నాయుడు పేటలో 24 సెం.మీ, నెల్లూరు గాంధీనగర్‌లో 22 సెం.మీ., కట్టువపల్లేలో 21 సెం.మీ., వెంకటాచలంలో 19.7 సెం.మీ., చిట్టేడులో 19 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

**పంటలకు అపార నష్టం**

మిచౌంగ్ తుఫాను వల్ల గుంటూరు జిల్లాలో వరి, మెట్ట వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి పంటలకు అపార నష్టం వాటిల్లింది. కోతకు వచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడ్డాయి. గత రెండు రోజుల నుంచి వీస్తున్న ఈదుర గాలులకు వరి పంట నేల వాలుతోంది. ఈ తరుణంలో వర్షాలు కురవడం వల్ల నెలవారీలో వరి కంకులు నీటిలో తడిసి మొలకలు వస్తాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లాలో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో మాగాని వరి కోతకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే కొంతమంది రైతులు నేలవాలిన వరి పంటను అధిక ఖర్చు చేసి తలలు కడుతున్నారు. వరితో పాటు ప్రతి పంట కూడా దెబ్బతింటుంది. కత్తి కాయల్లోకి నీరు ప్రవేశించి దూది పింజలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి రైతుల పరిస్థితి కూడా దయనీయంగా మారింది.

## పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జక్కా శ్రీనివాసరావు మృతి

(మొదటి పేజీ తరువాయి)

వేసి నివాళులు అర్పిస్తున్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కసుకర్రు గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఓ మిత్రుడుగా తనతో ఉన్న బంధాన్ని ఆయన నెమరు వేసుకున్నారు. అనునిత్యం ప్రజా సేవ కోసం పరితపించే జక్కా శ్రీనివాసరావు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఓ క్రీడాకారుడుగా అనునిత్యం గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అనేక జాతీయ అంతర్జాతీయ పోటీలకు క్రీడాకారులు పంపడంతో పాటు వారిని ప్రోత్సహిస్తూ అనేక పోటీలను కూడా పొన్నూరు ప్రాంతంలో నిర్వహించిన ఘనత ఆయనకే దక్కుతుందని పలువురు పేర్కొన్నారు న్నారు.ఎప్పుడూ నవ్వుతూ ఉండే జక్కా శ్రీనివాసరావు పొన్నూరు ప్రాంతంలో స్తబ్దతగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి జీవం పోసిన ఘనత దక్కుతుందని పలువురు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతున్న తరుణంలో జక్కా శ్రీనివాసరావు లేకపోవడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. జక్కా శ్రీనివాసరావుకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఉన్న అనుబంధాన్ని పలువురు నెమరు వేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా రాష్ట్రస్థాయి పలువురు నాయకులు ఆయన మృతికి సంతాపం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌమ్యుడు మితభాషి మంచి వ్యక్తి అయిన జక్కా శ్రీనివాసరావు మృతి తనని ఎంతో బాధ కలిగించిందన్నారు. ఆయనతో ఉన్న బంధాన్ని ఆయన నెమరవేసుకున్నారు. ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు. ఆయన మృతికి సంతాపం తెలియజేసిన వారిలో మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, మీడియా ప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు పొన్నూరు నియోజకవర్గ చిరంజీవి యువత పూర్వధ్యక్షుడుక్రొత్త శ్రీనివాసరావు తదితరులు ఆయనకు నివాళులు అర్పించారు.

# తప్పుల తడకగా రాష్ట్ర ముసాయిదా ఓటర్ల జాబితా

## మాజీ మంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్**

ఓటి జాబితాలతో ప్రజాస్వామ్యం మనుగడ, ఎన్నికల సంఘం విశ్వసనీయతే ప్రమాదంలో పడిందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం అన్నారు. ఇటీవల ఎన్నికల సంఘం అధికారుల ప్రకటించిన 2024 ముసాయిదా ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందని తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో చనిపోయినవారి ఓట్లు, డబుల్ ఎంట్రీలు, ఒకే డోర్ నెంబరులో అత్యధిక ఓట్లే అందుకు నిదర్శనం అని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని అభ్యంతరాలు అపరిష్కృతంగా ఉండగానే అసలు ముసాదాను ఎలా ప్రకటించారో చెప్పాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అత్యంత పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికల ప్రక్రియపైనే అనుమానాలు రేకెత్తించే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాలపై చిలకలూరి పేటలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి ఇప్పటికి కూడా ఓటర్ల జాబితాలో పెద్దఎత్తున అక్రమాలు, అవకతవకలు, లోపాలు వెలుగుచూస్తూనే ఉన్నాయన్నారు. వీటిపై ఆధారాలతో పదే పదే ఫిర్యాదులిస్తున్నా ఎన్నికల అధికారులు వాటిని పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల మధ్యనే చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓటర్ల జాబితా అత్యంత అధ్వానంగా తయారైందన్నారు. విపక్షాల సానుభూతి ఓటర్లకు



సమాచారం ఇవ్వకుండా ఓటు హక్కు తీసేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా నుంచి ఓట్ల తొలగింపు కోసం తప్పుడు దరఖాస్తులు అందజేసిన వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఎత్తిచూపిన తప్పులు, పొరపాట్లు సవరించకుండానే ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు పోలింగ్ కేంద్రాల పరిధిలో యథాతథంగా మృతుల ఓట్లు, డబుల్‌ఎంట్రీ ఓట్లు వెలుగుచూశాయన్నారు. ఇంటి సంఖ్య లేకుండా ఓటర్ల జాబితాలో పేర్లు కనిపించాయని... మృతుల ఓట్లు కూడా తొలగించలేదు అన్నారు. చిలకలూరిపేట పట్టణ పరిధిలో మొత్తం 74 పోలింగ్ కేంద్రాలకు గాను 50 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,923 మంది మృతుల ఓట్లు ఉన్నాయన్నారు. ఒకే పోలింగ్ కేంద్రంలో 375 డబుల్ ఎంట్రీలు గుర్తించామన్నారు. స్థానిక పోలింగ్ కేంద్రాలకు సంబంధం లేని 2,200 మంది ఓటర్లు ఉన్నారన్నారు. 15 ఏళ్ల క్రింత చిలకలూరిపేట నియోజకవర్గాన్ని వదిలేసి శాశ్వతంగా వలసవెళ్లిన 592 మంది ఓటర్లను గుర్తించినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధంలేని ఇతర పోలింగ్ కేంద్రాలకు చెందిన 271 మందిని గుర్తించడం జరిగిందన్నారు. పర్చూరు, వినుకొండ నియోజక వర్గాల ఓటర్లను చిలకలూరిపేట పట్టణంలో వైకాపా బలంగా ఉన్నచోట చేర్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. ముసాయిదా ఓటర్ల జాబితాలోని తప్పులను సరిచేసేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. తెదేపా లేవనెత్తిన అభ్యంతరాలను సరిదిద్ది నాణ్యమైన ఓటర్ల జాబితా తయారు చేయడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తుది జాబితాలో వాటిని సవరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటరు జాబితా రూపకల్పనను ఇష్టానుసారం చేయడం సరికాదని అన్నారు. జనవరి 5న విడుదలయ్యే ఓటర్ల తుది జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన కలెక్టర్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మిచౌంగ్ తుఫాన్ వల్ల విస్తృతంగా వర్షాలు పడనున్న నేపథ్యంలో నేటి మధ్యాహ్నం నుంచి మరియు రేపు అన్ని పల్నాడు జిల్లాలోని అన్ని విద్యాసంస్థ లకు సెలవు ప్రకటించడం అయినదని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి



**పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్యకు పిడుగురాళ్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళలర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యక్షులు కొత్త సాంబశివరావు ట్రెజరర్ ఆలేటి కనకయ్య మెంబర్ మద్దాలి సుబ్బయ్య వాసవికళ్యాణ మండపం అధ్యక్షులు ఏలూరి సైదారావు ఆర్యవైశ్య నాయకులు చందోలు శివకృష్ణకృష్ణారావు నీరుమళ్ళ శ్రీనివాసరావు కరాలపాటి సుబ్బారావు దేసు శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు

**నూజెండ్ల మేజర్ న్యూస్:** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సదర్భంగా మండలంలోని స్థానిక సహిత విద్య వనరుల కేంద్రం (భవిత)లో దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు మరియు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రవిచంద్ర విద్యార్థులకు బహుమతులుఅందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర%శ్ర% మరియు కేంద్ర ప్రభుత్వాలు దివ్యాంగులు తమ ప్రతిభను చాటుకునేందుకు, వారికి అవకాశాలు కల్పించేందుకు ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని మరియు లక్ష్యానికి వైకల్యం అడ్డురాదని, అనుకున్నది సాధించాలనే ధైర్యం దివ్యాంగులకు ఉండాలి అని తెలిపారు. ఇటీవల డిజిటల్ ఎడ్యుకేషన్ లో భాగంగా దివ్యాంగ విద్యార్డులకి ట్యాబ్ ల పంపిణీ కూడా చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారితో పాటు సహిత కేంద్రం ఉపాధ్యాయులు రంగారావు, యలమంద రావు పాల్గొన్నారు.

# వైసిపి కట్టడికి.. మహా కూటమి ఏర్పాటుకు శ్రీకారం..!!

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని ఉన్నట్లు తెలుస్తుంది. అయితే జాతీయ పార్టీ ఆ విధంగా చేస్తుందని ఎవరు భావించటం లేదు. పక్కనున్న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఆంధ్రలో కాంగ్రెస్ జవజీవాలు పుంజుకున్నట్లుగా కనిపిస్తోంది. ఎక్కడికక్కడ కాంగ్రెస్ శ్రేణులు బయటికి వస్తున్నారు. పదేళ్లపాటు స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్ కేడర్ తెలంగాణలో కాంగ్రెస్ విజయంతో ఉరకలే స్తోంది. బయటకి ఆ విధంగా కనిపించినప్పటికీ, నర్మగర్భంగా తెలుగుదేశం పార్టీకి కాంగ్రెస్ సహకరించే అవకాశాలు కూడా ఎక్కువగానే కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17 సీట్లు ఉన్నప్పటికీ పల్నాడు జిల్లాలో ఏడు నియోజకవర్గాలను కైవసం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. తెలుగుదేశం పార్టీకి తెలుగుదేశం పార్టీ మహాకూటమి ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో ప్రజల్లో దీనిపై ఏ విధంగా ఉంటుందన్న భావనతో జనబాహుళ్యం లోకి ముందుగానే లీకులు ఇస్తున్నట్లుగా సమాచారం అందుతుంది. ఇదిలా ఉండగా, ఇప్పటికే అనేక కార్యక్రమాలతో ప్రజా బాహ్యంలోనే ఉన్న వైసీపీని ఢీకొట్టాలంటే అంత ఆషామాషి కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బలంగా ఉన్న అధికార పార్టీని ఢీకొట్టాలంటే వ్యూహాత్మకంగా అడుగులు వేయడంతో పాటుగా అన్ని పార్టీలు కలిసికట్టుగా పోటీ చేస్తేనే విజయం వరిస్తుందన్న భావన వ్యక్తం అవుతుంది.

## ఆర్యవైశ్యులు ఆయన అడుగుజాడల్లో నడవాలి : ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట,మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య వర్ధంతిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో పట్టణంలోని శివుడి బొమ్మ సెంటర్ వద్ద సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, కొనిజేటి రోశయ్య కాంస్య విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి చెందిన ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నరుగా పనిచేశారని, ఆర్థిక సంబంధ విషయాలు, రాజకీయాల పై మంచి పట్టు ఉండి ఆర్థికశాఖ మంత్రిగా,మరెన్నో కీలక పదవుల్లో నిస్వార్థ సేవలు అందించిన మహనీయుడని సేవలను కొనియాడారు, కొణిజేటి అడుగుజాడల్లో నడిచి వైశ్యులంతా జాతికి వన్నె తీసుకురావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేటలోని డిఎస్సి స్టేడియం లోని ఇండోర్ హాల్ నందు జిల్లాస్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు ఆర్.బి డ్రాగన్స్ షటోఖాన్ కరాటే డు - ఇండియా సంస్థ ఆధ్వర్యంలో జరిగినవి. జిల్లాలోని నలుమూలల నుండి 256 మంది బాలబాలికలు విచ్చేసి పాల్గొన్నారు . ఏపీ అధ్యక్షులు ఓ శివకృష్ణ బ్లాక్ బెల్ట్ మూడవ డాన్ ఆర్గనైజ్ చేశారు. పోటీలకు ఎగ్జామినర్స్ గా ఇండియా కార్యదర్శి పి రాంబాబు సెవెంత్ డాన్ మరియు అధ్యక్షులు జి సాయిరాం ఫోర్త్ డాన్ వ్యవహరించారు. గుంటూరు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కు చెందిన ఏ సి టి ఓ సీతారామయ్య విచ్చేసి పోటీలను ప్రారంభించారు. పోటీలకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవి పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు కరాటే బెల్టులు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ అందజేశారు.ఈ పోటీలకు జిల్లాలోని కోచర్స్ ఎస్ శిరీష ,ఓ సునీత , ఎస్ మధుమతి, ఏ ఆనంద్ ,రవి,జాఫర్, నాగూర్, ఎస్కే మస్తాన్, సాత్విక్, చైతన్య దీప్తి మొదలగువారు విచ్చేసి పోటీ లు జయప్రదం కావటానికి సహకరించారు.

## కరిష్మా సూపర్ మార్కెట్ గోడౌన్ లో అగ్నిప్రమాదం



నరసరావుపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం రాత్రి చరిష్మా సూపర్ మార్కెట్ గోడౌన్లో అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సంఘటన వద్దకు చేరుకుని పరిసరాలను పరి శీలించారు. అనంతరం చరిష్మా సూపర్ మార్కెట్ అధినేత నాగేశ్వరరావు ని అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ రమణ నాయక్ మరియు పట్టణ వివిధ సంస్థల వ్యాపారస్తులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ తవ్వకాలపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన: చదలవాడ



నరసరావుపేట, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ తవ్వకాల పై నరసరావుపేట నియోజకవర్గం టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదరవాడ అరవింద బాబు సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ లోతేటి శివ శంకర్ కి ఫిర్యాదు చేశారు, అనంతరం డా??చదలవాడ మాట్లాడుతూ నియోజకవర్గంలో రెవెన్యూ అధికారులు విధులు నిర్వహిస్తున్నారా లేదా అధికార పార్టీ మత్తులో నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు.పవిత్ర పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ, ములకలూరు గ్రామంలో యథేచ్ఛగా అక్రమ మట్టితవ్వకాలు జరుగుతుంటే రెవెన్యూ,మైనింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాత్రి, పగలు తేడా లేకుండా నియోజకవర్గంలో ములకలూరు, పెట్లూరివారిపాలెం,కోటప్పకొండ,విప్పర్లపల్లి,వడ్లమూడివారి పాలెం, అన్నారం, పరగటిచర్ల తదితర గ్రామా ల్లో యథేచ్ఛగా మట్టి కొట్టేస్తుంటే రెవిన్యూ, మైనింగ్ అధికారులు అటు వైపుగా కూడా ఎందుకు తొంగికూడా చూడటం లేదని మండిపడ్డారు,అటు వైపుగా వెళ్లే సాహసం కూడా చేయని రెవిన్యూ,మైనింగ్ అధికారుల వాటాలు ఎంతో చెప్పాలన్నారు, నరసరావుపేట మండలం రెవెన్యూ పరిధిలో పుణ్యక్షేత్రమైన కోటప్పకొండలో కొల్లగొడుతున్న మట్టి మాఫియా వైసీపీ ఎమ్మెల్యే కను సైగల్లో నడుస్తుందన్నారు, ఇంతగా గ్రావెల్ మాఫియా జరుగుతుంటే మండల రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో విచారించాలని అక్రమ మైనింగ్ మాఫియా దందా నిర్వహిస్తున్న నరసరావుపేట ఎమ్మెల్యే పై కూడా అధికారులు విచారణ చేపట్టాలని లేకుంటే ఆందోళన చేపడతామని తెలిపారు. అధికారులు ఒకటే గుర్తుపెట్టుకోవాలి అధికారం ఎవరి సొత్తు కాదు అధికార పార్టీకి మీరు తొత్తుగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో తగిన మూల్యం తప్పక చెల్లించుకోవాల్సిందిగా హెచ్చరించారు, ఈ మాఫియా నిర్వహిస్తున్న వైసిపి నాయకులు సహకరించిన అధికారులు పై తగిన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశామన్నారు. టీడీపీ నాయకులు మద్దుకూరి బ్రహ్మయ్య,చింతిరాల బాలు,చుక్కపల్లి చంద్రమౌ ళి,కొర్నేపా టి సంజీవరావు,జాకీర్ తదితరులు ఉన్నారు.

# మాచర్ల నియోజకవర్గం లో తాగునీటికి కటకట: కుర్రి శివారెడ్డి



వెల్దుర్తి, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గం లో త్రాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, గ్రామాలలో త్రాగునీరు అందించటంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీటి కోసం ప్రజలు బాధలు వర్ణనతీతంగా ఉన్న, ప్రజలను పట్టించుకొనే నాథుడే లేకపోవడం చాలా బాధాకరం.సొంత మండలంలో త్రాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారు. త్రాగునీరు అందక ప్రజలు అల్లాడుతుంటే కనీసం స్థానిక సర్పంచులు, ఎంపీటీసీ లు , జడ్పీటీసీ లు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని నీరు అందించ లేకపోతున్నా రన్నారు. త్రాగునీటి కోసం గ్రామాల్లో ట్యాంకర్స్ ద్వారా నీటిని అందించాలని సంబంధిత అధికారులను, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని కోరుకుం టున్నట్లు తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ట్యాంకర్ల ద్వారా ప్రతి గ్రామంలో నీటి కొరత లేకుండా అందించడం జరిగిందని గుర్తు చేశారు. తాగునీటి కోసం జలజీవన్ మిషన్ ద్వారా వచ్చిన లక్షల రూపాయల నిధులు ఎక్కడికి వెళ్లాయో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. జలజీవన్ మిషన్ లో డబ్బులు దోచుకున్నారు తప్ప ఏ గ్రామానికి మంచినీరు అందించలేదని మండిపడ్డారు.వెల్దుర్తి మండలంలో తాగునీటికోసం ఉన్న జెర్రివాగు ఫేజ్1 పనిచేయకపోతే పట్టించుకొనే నాథుడే లేడు. మళ్ళీ వీళ్ళు వరికపూడి శల శంఖుస్థాపన చెయ్యడం విడ్డురంగా ఉందన్నారు. వరికపూడి శల పేరుతో జగన్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని1994 లో వరికపూడి శల ద్వారా 5వేల ఎకరాలకు తెలుగుదేశం పార్టీ నీరందించిందని తెలిపారు.వెంటనే గ్రామాలలో నీటి సమస్యను తీర్చాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను, ఎమ్మెల్యే ను ప్రజాప్రతినిధులను కోరుకుంటున్నామన్నారు.

## క్యాంపస్ సెలక్షన్లో 41 మంది న్యూటన్స్ కళాశాల విద్యార్థులు ఎంపిక



మాచర్ల, మేజర్ న్యూస్ : న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్టీల్ స్ట్రిప్స్ వీల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 41 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో క్వాలిఫైడ్ అధ్యాపకులచే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారికి అన్ని రంగాలలో మంచి ఉపాధి దొరికేలా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని అన్నారు. తమ కళాశాల విద్యార్థులు ప్రముఖ కంపెనీలలో ఉపాధి సాధించటం సంతోషకరమ న్నారు. అనంతరం క్యాంపస్ సెలక్షన్లలో ఎంపికైన విద్యార్థులను ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి, డీన్ సందీప్ రెడ్డి, టిపిఓ రామ్మోహన్ రెడ్డి, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## ఊరుసు మహోత్సవానికి రూ. 50వేల విరాళం



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పోతవరం గ్రామంలో హజరత్ మౌలానా మౌల్వి మొహమ్మద్ అబ్దుల్లా భాషా 72వ ఉరుసు మహోత్సవములో జరిగే అన్నదాన కార్యక్రమం కోసం 50 వేలు రూపాయలు విరాళంను జ్ఞానేశ్వర ఫౌండేషన్ అనదజేసింది. ఆ సంస్థ చైర్మన్ షేక్ జాన్ సైదా సోమవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు , పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష , కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు




పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: ఘంటసాల జయంతి వేడుకలను పిడుగురాళ్ల పట్టణంలో రాగసుధ కళాపరిషత్ ఆధ్వర్యంలో గంట సాల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని రాగసుధ కళాపరిషత్ కార్యాలయం నుండి ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో ఘంట సాల అమర్ రహే, ఘంటసాల జోహార్ అని నినాదాలు చేశారు. ర్యాలీ పట్టణంలోనే జానపాడు రోడ్డులో గల ఘంటసాల విగ్రహం వరకు జరిగింది. అక్కడ ఘంటసాల విగ్రహానికి రాగసుధ కళాపరిషత్ సభ్యులు ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో సాయంత్రం గానలహరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, భవనాసి హైమావతి ఎల్లారావు, రేపాల శ్రీనివాసరావు, చింతా వెంకట రామారావు, గొంట్ల శ్రీనివాసరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఘంటసాల ఆలపించిన గీతాలను పాడారు. గానలహరి కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. రాగ సుధా కళాపరిషత్ అధ్యక్షులు కరాలపాటి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తూనుగుంట్ల శ్రీనివాసరావు, వ్యవస్థాపకులు ఆడేపు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. వడ్లమూడి వెంకటేశ్వర్లు, బత్తుల దాస్, ఆడెపు కిరీటి బాబు, చిట్టిప్రోలు కోటేశ్వరరావు, కుంచాల సాంబయ్య, జామి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మైనారిటీలతోనే మార్పు మొదల్కొంది : కోవెలమూడి, నజీర్, నాగుల్ మీరా



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో మైనారిటీలతోనే మార్పు మొదల్కొంది. ఇక్కడ నిర్వహిస్తున్న ముస్లిం మైనారిటీల సమావేశం ద్వారా ఇది స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపికి అవే చివరి ఎన్నికలు. జగన్ ఇంటికి, ఆ తర్వాత జైలుకు వెళ్లడం ఖాయం. వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం యస్.వి.యన్ కాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నియోజక వర్గ ముస్లిం మైనారిటీల ఆత్మీ య సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యిన మొహమ్మద్ నజీర్ (టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) ,షేక్ నాగుల్ మీరా (మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్), తెనాలి శ్రావణ్ కుమార్ (గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులు), యస్.పి సాహెబ్ (HRD మెంబెర్), సయ్యద్ రఫీ(టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి), షేక్ ఫిరోజ్, షేక్ అబ్దుల్ గని (గుం టూరు జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు) మరియు నేతలు హాజరయ్యారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మైనారిటీలకు ఒక్క పని చేశారా అని ప్రశ్నించారు. దేశంలో మొదటి సారి మైనారిటీలకు కార్పొ రేషన్ పెట్టింది టిడిపి. ఉర్దూను రెండో అధికారిక భాష చేసింది టిడిపి. దీనిపై జగన్ కు, వైసిపి నేతలకు డౌట్ ఉంటే గూగుల్ ను అడిగితే చెబుతుంది. హైదరాబాద్ లో ఉర్దూ యూనివ ర్సిటీ పెట్టిం చిన ఘనత తెలుగు దేశం పార్టీది. హజ్ హౌస్ కట్టి, హైదరాబాద్ నుంచి నేరుగా ఫ్లైట్స్ పెట్టింది టిడిపి ప్రభుత్వమని అన్నారుదోచు కోవడం..దాచుకోవడం తప్ప ఈ సిఎం మరేమీ చెయ్యరు. అసెంబ్లీ ఎదురుగానే నాడు హైదరాబాద్ లో హజ్ హౌస్ కట్టించారు. చంద్రబాబుకు మైనారి టీలపై టిడిపికి ఎప్పుడూ ప్రత్యేకమైన ప్రేమ ఉంది. రాష్ట్ర విభజన తరువాత కర్నూలులో మళ్లీ ఉర్దూ యూనివర్సిటీ పెట్టారు. విజయవాడలో, కడపలో హజ్ హౌస్ లు కట్టారు. ముస్లిం సోద రులకు రంజాన్ తోఫా ఇచ్చారు. దుల్హన్ పథకం మనమే తెచ్చారు. ఈ ముఖ్య మంత్రి? దుల్హన్ పథకానికి ఆంక్షలు పెట్టాడు.. 10తరగతి చదవాలి, కారు ఉండకూడదు, 300 యూనిట్ల కరెంటు వాడకూడదు అని ఆంక్షలు పెట్టారు. పథకం ఇవ్వ ను అంటున్నాడు. పక్క జిల్లా వారిని పెళ్లి చేసుకు న్నా పథకం వర్తించదు అని ఆంక్షలు పెట్టింది ఈ ప్రభుత్వం. నాడు రూ.163 కోట్లతో 32,722 మంది మైనార్టీ వధువులకు దుల్హన్ సాయం.జగన్ రెడ్డి మైనార్టీ వివాహాలకు రూ.లక్ష ఇస్తానని ఉత్తుత్తి హామీ ఇచ్చాడు. విదేశీ విద్యోన్నతి పథకంలో 527 మైనార్టీ విద్యార్థులను విదేశాలకు పంపారు. ముస్లిం యువతకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మూడు లక్షల రుణం ఇచ్చాం.అందులో లక్ష సబ్సిడీ ఇచ్చి యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఇచ్చాము. ఏటా 10 వేల మంది ముస్లింలు రుణాలు పొంది వ్యాపారాలు పెట్టుకున్నారు. నాడు 316 దర్గాలు, 1,365 మసీదులు, 43 ఖబరస్థాన్లు, 66 ఈద్గాలు, 164 ముస్లిం ప్రార్థనా మందిరాలకు మరమ్మతులు, నిధులు ఖర్చు చేశాం. భారత దేశ చరిత్రలో ముస్లిం పెద్దలకు ఆర్థిక సాయం చేసిన ఏకైక ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం. ఇమామ్ లకు, మౌజన్ లకు అండగా నిలిచింది టిడిపి ప్రభుత్వం. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి ప్రాణాలు తీశారు. రైల్వే ట్రాక్ పై భార్యా బిడ్డలను కట్టేసి కుటుంబం మొత్తం ప్రాణా లు తీసుకుంది. ఈ ప్రభుత్వంలో మైనారిటీలకు రక్షణ లేదు, ఆస్తులకు రక్షణ లేదు. రంజాన్ తోఫా, ?దుకాన్ మకాన్,? విదేశీ విద్యాధరణ పథకం, ?దుల్హన్ పథకం ? మైనార్టీ కార్పొరేషన్ నిధులు రద్దు చేశారు. సాక్షి పత్రికకు ఏడాదికి 500 కోట్లు ఇస్తారు. దుల్హన్ పథకానికి మాత్రం నిధులు లేవు అంటారు. పేదరికంలో ఉండే ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పనిచెయ్యాలి. జగన్ ప్రజలకు నొక్కేది ఉత్తుత్తి బటన్ .బట్ ఇన్ ద్వారా మద్యం, ఇసుక డబ్బు జగన్‌కు చేరుతుంది. మద్యం డబ్బు ఎటు పోతుంది జగన్ బ్రాండ్ల ద్వారా దోచేస్తున్నారు. రాష్ట్రంలో కబ్జాలు, కుంభకోణాలు, బెదిరింపులు, అవి నీతి బాగా పెరిగిందన్నారు. ముస్లిం సోదరు లు కలిసి కట్టుగా గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ను గెలిపించుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో మోసిన్, లాల్ వజీర్, చిన్న బాజీ, మీరా వలి, రుస్తుం బాబు, నాగూర్, సుభాని, నాగూర్ బాషా, నన్నే, MD రఫీ, రబ్బానీ, జాఫర్, బాబు,రషీద్, కరీం, కరిమున్, మీరాబీ,అన్వర్, ఉమర్ వలి, నజీర్,జాన్ సైదా, గౌస్లా, రఫీ,ఆదంసా,ఖాదర్ బుడే పాల్గొన్నారు.

# వైసీపీ జెండా ఎగరడమే ఏకైక ఎజెండా







గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అన్ని వర్గాలకూ అధికారం కట్టబెట్టి దేశంలోనే సామాజిక సాధికారతను మాటల్లో కాక చేతుల్లో చేసి చూపిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ సరికొత్త చరిత్ర సృష్టించారని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు. తన సుపరిపాలనతో ఇటు వెనుకబడిన వర్గాలను గుండెల్లో పెట్టుకున్న జగనన్న అటు నా ఎస్సీ.. నా ఎస్టీ... నా మైనారిటీ అంటూ వారందరికీ ఆత్మబంధువుగా మారారని తెలిపారు. అటువంటి మహొన్నత వ్యక్తిత్వం, సుపరిపాలనాదక్షత, ప్రజల కోసమే పనిచేసే తత్వం గల నేత తమ నాయకుడని చెప్పుకునేందుకు తామెంతో గర్వపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియమితులైన ఆరుమళ్ళ సతీష్ రెడ్డి సోమవారం ప్రభుత్వ విప్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ నాలుగున్నరేళ్ళ పాలన చూసి ప్రజలంతా మళ్ళీ ఆయన్నే ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్న స్థిర నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సామాజిక సాధికార యాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి లభిస్తున్న అనూహ్య ఆదరణే అందుకు నిదర్శనమని ఆయన వివరించారు. ఈ దశలో 43వ డివిజన్ అధ్యక్షుడిగా నియమితులైన సతీష్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని సతీష్ రెడ్డికి సూచించారు. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో 43వ డివిజన్‌లో వైసీపీ జెండా ఎగరడమే ఏకైక ఎజెండాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ, జోరుగా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో గుంటూరు నగరంలో పార్టీ మరింత బలపడిందన్నారు. విపక్షకు తావు లేకుండా గత కార్పొరేషన్ ఎన్నికల్లో తాము ఓడిపోయిన వార్డుల్లో కూడా విస్తృతంగా ప్రగతి పనులు చేపట్టినట్లు చెప్పారు. నూతన అధ్యక్షుడిగా నియమితులైన సతీష్ రెడ్డి 43వ డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించి తమ సహకారంతో స్థానిక సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, తెలుగుదేశం హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో అస్తవ్యస్తంగా మారిన గుంటూరుకు జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే మహర్దశ పట్టిందని తెలిపారు. యువకుడు, ఉత్సాహవంతుడైన సతీష్ రెడ్డి నాయకత్వంలో 43వ డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సదరు డివిజన్ అభివృద్ధికి ఇప్పటికే తాము ఎంతో చేశామని.. ఇకపై కూడా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని.. తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వార్డు అభివృద్ధికి కట్టుబడి కృషి చేయాలని సూచించారు. 43వ డివిజన్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఆరుమళ్ళ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, 2024లో కీలక ఎన్నికలు జరుగనున్న తరుణంలో దీన్నొక బాధ్యతగా స్వీకరించి తనపై నాయకులు ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వై వి సుబ్బారెడ్డి సత్కరించిన గుంటూరు మేయర్



గుంటూరు, మేజర్ న్యూస్ : వై.వి సుబ్బా రెడ్డి ని గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు. గుంటూరు నగరంలోని అమరావతి రోడ్డు నందు నగరాలు నందు ఫర్నిచర్ షాప్ ప్రారంభోత్సవానికి వచ్చిన వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వై.వి సుబ్బా రెడ్డిని మేయర్ శాలువా బోకేతో సోమవారం సత్కరించారు.

# అజాత శత్రువు దివంగత మాజీ ముఖ్యమంత్రి "కొణిజేటి రోశయ్య"



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: అజాత శత్రువు, ఆర్యవైశ్యులకు మార్గదర్శి దివంగత మాజీ ముఖ్యమంత్రి "కొణిజేటి రోశయ్య" అని ఏపీ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు టి.ఎల్.వి వీరాంజనేయులు కొనియాడారు. తమిళనాడు మాజీగవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య నేతలు ఆయన చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఆర్థిక శాఖా మంత్రిగా పలుమార్లు బడ్జెట్ సమర్పించిన ఘనత కొణిజేటి రోశయ్యకు దక్కుతుందని నేతలు పేర్కొన్నారు. అసెంబ్లీలో హాస్య చలొక్తులతో ప్రతిపక్ష నేతలకు ధీటైన సమాధానం చెప్పగల సమర్థత రాజకీయ చాణీక్యుడు రోశయ్యకు సొంతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గీతా మందిరం చైర్మన్ రత్న ప్రసాద్, నేరెళ్ళ వెంకట హరి ప్రసాద రావు, మద్దాలి సుధాకర్,చేగు కోటేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# తుపాన్ కారణంగా ప్రత్యేక కాల్ సెంటర్



తెనాలి, మేజర్ న్యూస్ : మిచాంగ్ తుఫాన్ కారణంగా డివిజన్ లోని విద్యుత్ వినియోగదారులకు అత్యవసర సేవలు అందించేందుకు ప్రత్యేక కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఏపిసిపిడిసిఎల్ ఈఈ వి.వి చిరంజీవి పేర్కొన్నారు. మీ ప్రాంతంలో విద్యుత్ తీగలు తెగిపడిన, స్థంబాలు విరిగిన,వంగిన కరెంట్ లైన్ల మీద చెట్లు పడిన ఏమైనా ప్రమాదాలు జరిగిన 9440817535 (తెనాలి), 9490615536(రేపల్లె), 9490615538(గంగడిపాలెం), 8500626842 (లంకేవానిదిబ్బ),9490615539(బట్టిప్రోలు), 949061 5530 (కొల్లూరు) ఈ నెంబర్లను సంప్రదించాలన్నారు. తుపాన్ కారణంగా విద్యుత్ అంతరాయం సంభవిస్తే వాటిని బాగుచేసి వెంటనే విద్యుత్ పునరుద్ధరణకు తీరప్రాంత మండలి అన్ని ఉపకేంద్రల నందు సిబ్బందిని, విద్యుత్ సామాగ్రిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కావున వినియోగదారులు ప్రమాదాలు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని అన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ కు కొర్రపాడు గ్రామస్తులు వినతి



తాడికొండ మేజర్ న్యూస్: తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామస్తులు సోమవారం తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ ను కలిశారు ఈ ఈ సందర్భంగా గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎస్టీ కాలనీలో మంచినీటి బోరు వేయించాలని పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని లింగాల వారికి స్మశాన వాటికకు స్థలం ఎస్సీ కాలనీ వారికి స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఇంకా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు వీటన్నిటిని విన్న సురేష్ కుమార్ పరిశీలించి పరిష్కరిస్తానని వారికి తెలిపారు కత్తెర సురేష్ కుమార్ ను కలిసిన వారిలో ఎంపీటీసీ ఎం లక్ష్మీనారాయణ ఉప సర్పంచ్ మరియ దాసు జె సి ఎస్ కన్వీనర్ అబ్బాస్ బొడ్డు సాంబయ్య విజయ్ చంద్రారావు గోపిదేవి శ్రీను శివకోటేశ్వరరావు ఎం రవి తదితరులు ఉన్నారు

## మాస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ స్టార్ ఆవిష్కరణ : కత్తెర డేవిడ్



తెనాలి,మేజర్ న్యూస్:సెమి క్రిస్మస్ వేడుకల ద్వారా సుద్దపల్లి నాగరాజు పేదలను ఆదుకోవడం అభినందనీయమని హార్వెస్ట్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ కత్తెర డేవిడ్ యశ్వంత్ పేర్కొన్నారు.స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆదివారం సాయంత్రం సుద్దపల్లి నాగరాజు,ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్‌ను హార్వెస్ట్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ డేవిడ్ యశ్వంత్ వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 సంవత్సరాలుగా సుద్దపల్లి నాగరాజు క్రిస్మస్ వేడుకలు నిర్వహించి పేదలను ఆదుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు.మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు శుద్ధపల్లి నాగరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో గత 21 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కత్తెర సురేష్ కుమార్ కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకుని తాను సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మైలా భాను ప్రసాద్,వైసీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బూరెల దుర్గాప్రసాద్,కొమ్ము రాయల్,అత్తోట చంటి,శ్యామ్,బోసు బాబు, మేకల సురేష్ ఆనే రవీంద్ర,అత్తోట శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అన్నదాతల్లో దిగాలు



దుగ్గిరాల మేజర్ న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. మీచౌంగ్ తుఫానుపై వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేయడంతో మండలంలోని 18 గ్రామాల్లోని రైతాంగం సాగుచేసిన 20వేల ఎకరాల వరి పైరు. సాగుచేసిన రైతులు భయందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పంట కోసి ఇంటికి తెచ్చుకునే తరుణంలో ఊహించని విధంగా ప్రత్యక్షంగాను పరోక్షంగానో ప్రకృతి కనికరించక. కన్నెర్ర చేయడంతో మండలంలోని రైతన్నలు నష్టాల పాలవుతు న్నారు. మరికొద్ది రోజుల్లో ధాన్యం ఇండ్ల మింగిట ధాన్యపు బస్తాలతో కలకలలాడే తరుణం ఆసన్నమవుతుండగా, తుఫాను ప్రభావంతో వర్షాలు పడి వరిపైరు నేలకొరగడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావం వలన వర్షాలు పడితే పొలాల్లో నీరు చేరి ధాన్యం రంగు మారుతుం దని, తద్వారా నష్టం భారీగా ఉంటుందని రైతులు లబోది.బోమంటున్నారు. రంగు మారితే గిట్టుబాటు ధర రాదని దీనివల్ల చేసిన అప్పులు తీరక రైతులు మరింతగా నష్టానికి గురవడం తధ్యమంటున్నారు .ఖరీఫ్ సీజన్ ఆరంభం నుండి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని సేద్యం చేస్తే చివరకు నష్టం చేకూరు తుందని లోలోన రై తులు కుమిలిపోతున్నారు .ఖరీఫ్ కు నీరు లేక పె దవడ్ల పూడి హై లెవెల్ ఛానల్ కు నీరు రాక వర్షాలు సకాలంలో కురవక వేలాది రూపాయలు పెట్టుబడులతో. నీటిని పెట్టి వరి పైరు సాగు చేసి, పంట చేతికి వస్తుందని సంబరపడితే చివరకు సమరం చేయాల్సిన పరిస్థితి లు ఏర్పడు తున్నాయ 0టున్నారు. ఖరీఫ్ పంటకే భారీ నష్టం ఏర్పడితే ర బీ పంట పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతుండగా, ర.బీ కి నీరు లేదని అధికారులు తేల్చడంతో రైతన్నలు కంగు తింటున్నారు. ర బీ పరిస్థితులు తెలియక ముందే ఖరీఫ్ చేతికి రాకుండా పోతుందని రైతులు తీవ్రంగా లో లోనమదనప డుతున్నారు .తుఫాను ప్రభావంతో రైతులు ఇబ్బందులు పడుతుండగా వ్యవ సాయ శాఖ ముందస్తుగా రైతులకు పలు సూచనలు తెలియజేసింది. వర్షాల కారణంగా వరి పంటకు నష్టం రాకుండా ఉండేందుకు మండల వ్యవసాయ అధికారి పి. శిరీష సూచనలు చేశారు .కోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాల కు తరలించాలన్నారు. వరి కోతలను కొయ్యరాదని పొలాల్లో నీరు బయటకు వెళ్లే విధంగా కాలువలను మెరుగుపరుచుకోవాలని నీరు ఎక్కువగా నిలువ లేకుండా చూడాలన్నారు .నీరు బయటకు వెళ్లేందుకు చిన్నచిన్న కాలువలను ఏర్పాటు చేయాలన్నారు .ఇప్పటివరకు పంట నష్టం జరుగులేదని వ్యవసాయ అధికారి పి. శిరీష సోమవారం. సందర్శించి పై విషయాలను వెల్లడించారు .ఏది ఏమైనా తుఫాను ప్రభావం అధికంగా ఉండరాదని, తేలికపాటి వర్షాల తో వీగి పోవాలం టూ కనిపించని దేవతలను ,దేవుళ్ల.ను ప్రజలు రైతులు పదేపదే మొక్కుకుంటున్నారు.

## తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వరి పంటలను తుఫాను వర్షాలబారినుండికాపాడుకోవచ్చు



పొన్నూరు మేజర్ న్యూస్ : మిచాంగ్ తుఫాను భారీ వర్షాల కారణంగా వరి పంట లకు ముప్పు వాటిల్ల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రామకోటేశ్వరి సూచించారు. పొన్నూరు పరిసర ప్రాంతాల లోని వరి పంటలను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పంట నష్ట నివారణకు సూచనలు చేశారు. ఈ సమయంలో వరి కోతను కోయరాదని, వాయిదా వేసుకోవాలని ఆమె రైతులను కోరారు. పంట పొలాలలోని మురికినీటి నీ బయటికి పంపే కాలువలను శుభ్రం చేసుకోవాలని ఆమె కోరారు. ఎక్కువ రోజులు మురుగునీరు నిల్వ ఉండటం వల్ల ఫలదీకరణ తగ్గి, తాలు గింజలు ఏర్పడతాయని నిల్వ ఉన్న నీటిని బయటికి పంపేందుకు చిన్నచిన్న కాలువలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. తాలు గింజలు ఏర్పడకుండా కార్బెండజమ్ లీటర్ కు ఒక గ్రామం చొప్పున లేదా ప్రొపికోనజల్ ఒక లీటరుకు ఒక గ్రాము చొప్పున కలిపి పిచికారి చేయాలని ఆమె సూచించారు. నీట మునిగిన వరి ధాన్యం మొలకె త్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని ఆమె కోరారు. ఒకవేళ కోసిన పంటలు ఉన్నట్లయితే వెంటనే కుప్పలు వేసుకోవాలని దానిపై ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని ఆమె సూచన చేశారు. తడిసిన ధాన్యం మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయడంతోపాటు పొడిపొట్టును కలిపి కుప్పలు వేసుకోవాలని ఆమె కోరారు. అపరాలకు వర్షం దాటి నుండి కాపాడుకోవడానికి పొలంలోని నీటిని బయటికి తీయడంతో పాటు ఫెర్రస్ సల్ఫేట్ 5 .0గ్రాములు సిట్రిక్ యాసిడ్ 0.5 గ్రాములు యూరియా 20 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఆమె తెలిపారు. వారం తర్వాత ఒక శాతం19.19.19 లేదా పొటాషియం నైట్రేట్లు పిచికారి చేయాలని ఆమె కోరారు. వేప కుళ్ళు ఆకు మచ్చ తెగుళ్ళ నివారణకు హెక్సాకోనజోల్ రెండు మిల్లి గ్రాములు లేదా ప్రొఫికోనజోల్ ఒక మిల్లి గ్రామం ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ విధంగా తగు సూచనలు పాటించడం ద్వారా పంట నష్ట నివారణకు రైతులు ముందుకు రావాలని ఆమె కోరారు.

## సక్సెస్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




గుంటూరు మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో విద్యానగర్ సక్సెస్ స్కూల్ నందు ఆదివారం తాళ్ల చెరువు గ్రామస్తులు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గత 11 సంవత్సరాల నుంచి ఈ తరహాలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఆ గ్రామస్తులు జరుపుకుంటున్నారు. గుంటూరు సిటీలోని వివిధ పేటల లో నివసిస్తున్న తాళ్ళచెరువు గ్రామస్తులు అందరూ కూడా ఒకచోటకు చేరి సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవటం ఆనవాయితీగా ఉంది. సక్సెస్ స్కూల్ అధినేత ఏరువా ఎలియాస్ రెడ్డి, నవీన స్కూల్ అధినేత చిన్నపరెడ్డిల ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫాదర్ వై. ల్. మర్రి రెడ్డి దైవ సందేశాన్ని అందిస్తూ బాల యేసు జననం లోకానికే వెలుగులను నింపిందని, ఏసుక్రీస్తు బోధనలు అనునిత్యం అనుసరించదగిన మార్గదర్శకాలని పేర్కొన్నారు. ఫాదర్ సాని కొమ్ము థామస్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర గ్రంథంలోని ప్రతి వాక్యం కూడా దేవుని మాటలని ప్రతి విశ్వాసి ఆచరించి ఇరుగుపొరుగు వారికి సహాయ పడాలని కోరారు. కార్యక్రమానికి ప్రధానంగా వై రాజారెడ్డి, జి బాలశివరెడ్డి, పి సుధాకర్ రెడ్డి, కాసు లూర్దు రాణి, సంజీవరావు, కోటేశ్వరరావు, రామారావు,రవి,లు కమిటీ నెంబర్లుగా ఉండి సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో సుమారు 500 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. ఫాదర్ రేపూడి రాయప్ప, ఫాదర్ చింతపల్లి అబ్రహం, ఫాదర్ ఏరువా లూర్దు మర్రెడ్డి, ఫాదర్ ఏరువా భాస్కర్ రెడ్డి, ఫాదర్ జాన్ వెస్, సిస్టర్ వ్యాకుల మేరీ తదితరులు పాల్గొన్నారు.

## చలమయ్య కాలేజిలో విజయవంతంగా ముగిసిన సాఫ్ట్ స్కిల్స్ కోచింగ్



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక సంగడి గుంటలోని గుంటూరు చలమయ్య,కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ శిక్షణా తరగతులు సోమవా రం విజయవంతంగా ముగి శాయి. కమ్యునికేషన్, ఇంట ర్వ్యూ, ఎంప్లా య్మెంట్ తదితర అంశాలపై మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సాఫ్ట్ స్కిల్స్ స్వచ్ఛంద సంస్థ గత పదిహే ను రోజులుగా డిగ్రీ విద్యా ర్థులకు ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిం చింది ఈ నేపథ్యంలో ముగిం పు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కళాశాల కార్యదర్శి కర్పూ రపు రామకృష్ణ ప్రభ విచ్చేసి కోచింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపం చంలో ఇటువంటి శిక్షణా తరగతులు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో దోహద పడతాయన్నారు.మరో అతిథి ప్రముఖ ఇంజనీర్ సర్వేశ్వరరావు మాట్లా డుతూ ఖర్చుతో కూడుకున్న కోచింగ్ ఉచితంగా అందించిన ఫౌండేషన్ వారిని,కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కోచింగ్ ను కళాశాల విద్యార్థులు సద్వినియోగ పరచుకుంటారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోచింగ్ ట్రైనర్ కిరణ్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్టగౌడపాలెంలో పురుగు మందుల స్వాధీనం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం మెట్ట గౌడ పాలెం. గ్రామంలో విజిలెన్స్ అధికారులు సోమవారం దాడిని నిర్వహించి కొన్ని పురుగు మందు లను స్వాధీనం చేసుకున్నా రు. వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా, చెరుకుపల్లి మండలం మెట్ట గౌడ పాలెం గ్రామం (బలుసుల పాలెం శివారు) లో ఏ విధమైన లైసెన్స్ లు,, ప్రభుత్వ అనుమతులు లేకుండా, రికార్డ్స్ వ్రాయకుండా పురుగు మందులు అమ్ముచూ రైతులను మోసగించుచున్నారని విజిలెన్స్ అధికారులకు సమాచారం వచ్చింది దీంతో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో సోమవారం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలసి, బాపట్ల జిల్లా, చెరుకుపల్లి మండలం మెట్ట గౌడ పాలెం గ్రామం (బలుసులపాలెం శివారు) లో పురుగు మందులు అమ్ముచున్న వ్యాపార స్థలమును తనిఖీ చేయగా, అచ్చట ఏ విధమైన బిల్లులు, ఇన్వాయిస్ లు లేకుండా పురుగు మందులు వున్నట్లు కనుగొన్నారు.. పురుగు మందుల చట్టం 1968 సెక్షన్.13 & 29 1(c) వుల్లంఘించి, సదరు వ్యాపారాన్ని నిర్వహించు చున్న ఎనుముల నాగరాజుపై క్రిమినల్ కేసు నమోదు చేయవలసినదిగా చెరుకుపల్లి వ్యవసాయ అధికారిని విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులను ఆదేశించారు. వ్యాపార స్థలమునుండి రూ..1,26,536/- విలువ కల 34.35 లీటర్ల పురుగు మందులు స్వాధీన పరచుకున్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి కె. రమణ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ .రామ చంద్రయ్య, స్థానిక వ్యవసా య అధికారి మరియు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లక్ష్యం




మంగళగిరి, మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లక్ష్యమని ఎంఆర్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎనిమిదేళ్ళ క్రితం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వద్ద జరిగిన మాదిగల కురుక్షేత్ర మహాసభకు హాజరైన అనేకమంది ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలపై ఆనాటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిందని గుర్తు చేశారు. ఇక నుంచి కోర్టుల చుట్టూ తిరుగుతూ అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై ఇటీవల ప్రభుత్వ సలహాదారు సజ్జల దృష్టికి తీసుకువెళ్లి కేసులు ఎత్తివేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఎత్తివేసేందుకు చొరవ తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రభుత్వ సలహాదారు సజ్జలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా గత 30సంవత్సరాలుగా అనేక మంది ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తమ ప్రాణాలను ఫణం గా పెట్టి జాతికో సం అమరుల య్యారని గుర్తు చేశారు. గత కురు క్షేత్ర మహాసభ గాయాలు మానక ముందే మరొక సారి ఏపీలో కురు క్షేత్రం పేరుతో మరల మాదిగల జీవి తాలను అంధకారం వైపు తీసుకెళ్లేం దుకు రం గం సిద్ధం చేసుకుంటున్న నాయకు డిని మాదిగ జాతి గుర్తించి అప్రమత్తం కావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని వ్యక్తిగత ఉద్యమంగా మలుచుకునే ప్రయత్నం చేస్తూ ప్రభుత్వాల మెడలు మంచి సాధించాల్సిన ఉద్యమా న్ని కాళ్లు పట్టుకొని, కన్నీళ్లు పెట్టుకుని జాతిని తాకట్టుపెట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని బిజెపి కాళ్ల వద్ద తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిం చారు. నేటికీ అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్న మాదిగ జాతి ఏపీలో అప్రమత్తం కావాల్సిన అవ సరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకునే విషయం పక్కనబెడితే ఏపీలో మాదిగల మనుగడే కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన సమావేశానికి మాదిగల విశ్వరూప సభ అని పేరు పెట్టారని, కానీ వాస్తవా నికి అది బిజెపి ఎన్నికల ప్రచార సభ అని విమర్శిం చారు. ఆ సభలో ప్రధాని నరేంద్ర మోడీ సభ నిర్వహించిన నాయకుడిని పొగడమే సరిపోయిం దని, ఎస్సీ వర్గీకరణ కోసం స్పష్టమైన హామీ ఇవ్వ లేదన్నారు. నో బీఆర్ఎస్, నో కాంగ్రెస్ ఓన్లీ మోదీ అని మాట్లాడారని అయితే నేడు కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిందన్నారు. సుప్రీం కోర్టు, పార్లమెంట్ రాష్ట్రాలకు అధికారం ఇచ్చినా ఎస్సీ వర్గీకరణ చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలేనని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుని ఆ నిర్ణయాలను అమలు చేసే విష యంలో మాదిగలు మరింత నష్టపోతున్నారన్నా రు. మతతత్వాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాదిగల పై రుద్దాలనుకోవడం సరైన విధానం కాదని, విజ్ఞతతో ఆలోచించి జాతిని చైతన్యం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల ఆరవ తేదీన విజయవాడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి 30 ఏళ్ల ఎంఆర్పీఎస్ ఉద్యమంపై తగు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ లు ఏటుకూరి విజయ్ మాదిగ, కొదమల కుమార్ మాదిగ, మానికొండ శ్రీధర్ మాదిగ, పరసా రామయ్య మాదిగ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర యువసేన అధ్యక్షుడు పొన్నికంటి రమేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కొమురాల శ్రీనివాస్ మాదిగ, సత్తెనపల్లి నియోజకవర్గ ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు చింతపల్లి గంగాధర్ మాదిగ, చింతపల్లి నాగరాజు మాదిగ పాల్గొన్నారు.

# మంగళగిరి టిడ్కో గృహాలకు నారా లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా

మంగళగిరి, మేజర్ న్యూస్: నారా లోకేష్ సహకారంతో టిడ్కో గృహాలకు సరఫరా చేసే తాగునీటి ట్యాంకర్ల వద్ద ప్రజలు బారురు తీరుతున్నారు. మంగళగిరి టిడ్కో గృహ సమూదాయానికి తాగునీరు అందక స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సరఫరా ఎందుకు నిలిచిందో కూడా సరైన సమాధానం అధికారుల వద్ద నుండి లేదు, ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే




స్పందించారు. ఉదయం నుండి జోరు వర్షం లో సైతం జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయిస్తున్నారు. వాటర్ ట్యాంకర్లను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్ కు టిడ్కో గృహాల నివాసితులు ధన్యవాదములు తెలిపారు. మంచినీటి పునరుద్దరణ జరిగే వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు తెలియజేశారు.

# తుఫానుపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టంలో జగన్ రెడ్డి విఫలం




గుంటూరు, మేజర్ న్యూస్ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన మిగ్ జాం తుఫాను రాష్ట్రంపై ముంచుకొస్తుంటే జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో ముసుగుతన్ని పడుకున్నాడని, గత వారం రోజుల నుంచి నెల్లూరులో భారీ వర్షాలు పడి రైతులు పంట నష్టపోతున్నా కనీసం నష్టనివారణ చర్యలు తీసుకోకపోవడం దారుణమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లులేని చోట్ల వివాదాలు సృష్టించడం కాదు.. వరద నీటిలో కొట్టుకుపోతున్న రైతుల గురించి ఆలోచించాలన్నా రు. వ్యవసాయ, సాగునీటి శాఖ మంత్రులు గాని, ముఖ్యమంత్రి గాని ఈ తుఫానుపై ఒక్క గంటైనా సమీక్ష చేశారా? సంబంధిత అధికారులను అలెర్ట్ చేశారా? అని నిలదీశారు. సోమవారం గుంటూరులో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాండూస్, నివర్ వంటి తుఫాన్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఆ అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. 100 కి.మీ వేగంతో భారీ గాలులు వీస్తూ వచ్చే ఈ తుఫా నుకు పెద్దఎత్తున నష్టం జరిగే ప్రమాదం ఉం దని, రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరు అలెర్ట్ గా ఉండాల్సిన ఈ విపత్తు పట్ల ప్రభుత్వం మొద్దునిద్ర పోతూ రైతు కష్టాన్ని వరదపాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫాను మంగళవారం నాటికి తీవ్ర తుఫానుగా బలపడనుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని, వారం ముందే సమాచారం ఉన్నా రైతులను ప్రభుత్వం ఎందుకు అప్రమత్తం చేయలేదు? ఈ ఏడాది అత్యంత భారీ తుఫానుగా మిగ్ జాం ఉంటుందని అని హెచ్చరికలు జారీ చేసినా రైతులను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. తుఫాను ప్రభావంతో కురిసే భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం ఏర్పడుతోందని, ముఖ్యంగా వరిపంట బాగా దెబ్బతింటొందన్నారు. తుఫాను నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో జగన్ రెడ్డి నిర్లక్ష్యం వహిస్తున్నారని, అధికారులను అప్రమత్తం చేయడం, పంటలు దెబ్బతినకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని మన్నవ ధ్వజమెత్తారు. ప్రస్తుత తుఫానుతో కోతకు సిద్ధంగా ఉన్న వరి, ఆరబెట్టిన ధాన్యం రాశులకు తీవ్ర నష్ట వాటిల్లుతోందని, ధాన్యం రాశులను కాపాడేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు, గోనె సంచులు పంపిణీ చేయలేదని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు పంపిణీ చేయడంతో పాటుగా వర్షానికి తడిచిన, రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తుఫాను ప్రభావం చూపే లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు, సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. రైతులు సైతం తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మన్నవ మోహనకృష్ణ సూచించారు.

# హోర్డింగ్ బోర్డుల వద్ద ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి : కీర్తి చేకూరి ఆదేశం



గుంటూరు, మేజర్ న్యూస్ : మిచౌంగ్ తుఫాన్ గాలుల వలన హోర్డింగ్స్, బోర్డు వద్ద ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందికరంగా, ప్రమాదకరంగా ఉండే హోర్డింగ్స్ ని వెంటనే తొలిగించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి పట్టణ ప్రణాళికాధికారులు, హోర్డింగ్స్ యజమానులకు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ ఆదేశాల మేరకు సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ ఆయా హోర్డింగ్స్, బోర్డ్ ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం ఈదురు గాలులు వేగంగా వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్ రోడ్ల మీద విరిగి పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, హోర్డింగ్స్ యజమాని తమ హోర్డింగ్స్ వలన ఏ సమస్య తలెత్తకుండా భాధ్యత తీసుకోవాలన్నారు. హోర్డింగ్స్, బోర్డ్ ల వలన ఏ ప్రమాదం జరిగినా సదరు హోర్డింగ్ యజమానే పూర్తి భాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. టిపిఎస్ లు తమ పరిధిలోని ప్రధాన సెంటర్లలోని హోర్డింగ్స్ ని ప్రత్యక్షంగా పరిశీలించి, ఏమైనా సమస్య ఉంటే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు కూడా తమ పరిధిలోని హోర్డింగ్స్ ని పరిశీలించి, ఏమైనా డ్యామేజ్ లేదా ప్రమాదకరంగా ఉంటే వెంటనే ఉన్నతాధికారులు, యజమానుల దృష్టికి తీసుకురావాలన్నారు. ముందస్తు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉండే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తుఫాన్ తీవ్రత దృష్ట్యా జిఎంసి గాంధీ పార్క్ ని సోమవారం నుండి క్లోజ్ చేస్తున్నామని, తుఫాన్ ప్రభావం తగ్గిన తదుపరి పునః ప్రారంభం చేస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజలు పార్క్ క్లోజ్ చేసిన విషయాన్నిగమనించి, నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. అలాగే గుంట గ్రౌండ్ లో కూడా ఎగ్జిబీషన్ లకు తుఫాన్ తగ్గే వరకు అనుమతులు ఇవ్వవద్దని అధికారులను ఆదేశించామన్నారు.

## ఉరేసుకొని బాలిక ఆత్మహత్య

గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: కడుపునొప్పి తాళలేక అక్షయ (14) అనే బాలిక ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం... చౌడవరం సి ఆర్ కాలనీకి చెందిన బాలిక 9వ తరగతి చదువుతోంది. గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆదివారం వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. తల్లి శ్రీదేవి ఫిర్యాదు మేర కు సీఐ రాంబాబు ఆదేశాలతో ఏ ఎస్ ఐ జగన్ సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలకు 10వ తరగతి చదివే సోదరుడు వున్నాడు.

## రోశయ్య విగ్రహానికి నివాళులర్పించిన ఆలపాటి



తెనాలి,మేజర్ న్యూస్: కొణిజేటి రోశయ్య ఆర్థిక మంత్రిగా ఉంటే ముఖ్యమంత్రులు ఎంతో ధైర్యంతో ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేర్చుకునేవారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.దివంగత రోశయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో రోశయ్య కాంశ్య విగ్రహానికి ఆయన సోమవారం పూలమాలలతో ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆర్ధికశాఖలో అనుభవంతో రాష్ట్ర అభివృద్ధితో రాష్ట్రప్రజల అవసరాల దృష్టిలో ఉంచుకొని వాటినన్నింటికి ఏ కొరత లేకుండా నిథులను కేటాయించి ప్రభుత్వమును అభివృద్ధి,సంక్షేమాలను అందించారన్నారు.తెనాలి పరిసర ప్రాంత ప్రజలు తెనాలి పట్టణంలో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆయన కాంశ్యవిగ్రహం ఏర్పాటు చేయటమే ఆయన చేసిన సేవలకు నిలువెత్తు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అద్యక్షులు తాడిబోయిన హరి ప్రసాద్,ఆలయ కమిటి సభ్యులతో పలువురు పాల్గొని ఘనంగా నివాళ్ళు అర్పించారు.

## విద్యుత్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల డివిజన్ పరిధిలో మిచాంగ్ తుఫాన్ కారణంగా మాచర్ల డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల కోసం స్థానిక కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఈఈ జె హరిబాబు తెలిపారు. మిచాంగ్ తుఫాన్ వలన వచ్చే గాలులకు మీ గ్రామంలో, మీ ప్రాంతంలో విద్యుత్ తీగలపై చెట్లు పడటం, విద్యుత్ తీగలు తెగిపడటం, విద్యుత్ స్థంభం పడిపోవడం, ట్రాన్స్ ఫార్మర్స్ వద్ద ఫీజులు పోవటం తదితర ఎటువంటి సమస్య ఏర్పడినా విద్యుత్ శాఖ మాచర్ల డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబరు 9440817631, టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోను చేసి సమాచారం ఇచ్చి విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలు కూడ ఆయా సందర్భాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇఇ జె హరిబాబు సూచించారు.

## కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్యను ఆదర్శంగా తీసుకోని ఆర్యవైశ్యులు ఆయా రంగాలలో రాణించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు సూచించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ రోశయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలూరి నరసింహారావు మాట్లాడుతూ రోశయ్య ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్ గా తదితర ఉన్నత పదవులలో రాణించి, ఆయా పదవులకు వన్నె తెచ్చినట్లు వర్ణించారు. నేటితరానికి ఆయన సేవలు ఆదర్శం కావాల న్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కౌన్సిలర్ పోలా శ్రీనివాసరావు, కార్యదర్శి చిల్లంచర్ల సత్యనారాయణ, నాయకులు మారం శ్రీనివాసరావు(వాసు), బచ్చు రామసుబ్బారావు, కంభంపాటి అనిల్ కుమార్, అమర్, రంగా చెన్నయ్య, చుండూరి శ్రీనివాసరావు తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# త్రికోటేశ్వరస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు

**రూ.80 లక్షలతో వంటశాల, వసతి గదులకు శంకుస్థాపన**



నరసరావుపేట మేజర్‌న్యూస్: కోటప్ప కొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద నిత్యఅన్నదాన మండపము నందు వంటశాల, వసతి గదులు, లిఫ్ట్, మరియు పలు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంటశాల, వసతి గదులు, లిఫ్ట్, పలు నిర్మాణం కొరకు రూ. 80లక్షలతో నిర్మించటమైనదని అన్నారు. ఈ నిర్మాణానికి సహకరించిన దాతలు స్థానిక చిలకలూరిపేట పట్టణ వాసులు తేళ్ల సుధీర్ , శ్రీధర్ సహకారంతో వచ్చే కోటప్ప కొండ తిరుణాల కల్లా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు త్రికోటేశ్వర ఆలయ ఈవో, కమిటీ సభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లో డైరెక్టర్లు ఎంపీపీ, జడ్పిటిసి, మండల కన్వీనర్, ఎంపీటీసీలు, సర్పంచులు మండల, వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## శివరాత్రి నాటికి అన్ని పనులు పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే గోపిరెడ్డి

### కోటప్పకొండపై నిత్యాన్నదాన మండపం వద్ద పలు కార్యక్రమాలకు శంకుస్థాపన



నరసరావుపేట, మేజర్‌న్యూస్: కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానం వద్ద నిత్య అన్నదాన మండపము నందు వంటశాల, వసతి గదులు, లిఫ్ట్, పలు నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డా॥గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి భూమిపూజ చేశారు,ఈ సందర్భంగా డా॥గోపిరెడ్డి మాట్లాడుతూ వంటశాల, వసతి గదులు, లిఫ్ట్, పలు నిర్మాణం కొరకు 80లక్షల రూపాయలతో నిర్మించటమైనది ఈ నిర్మాణానికి సహకరించిన దాతలు స్థానిక చిలకలూరిపేట పట్టణ వాసులు తేళ్ల సుధీర్, శ్రీధర్ సహకారంతో వచ్చే కోటప్పకొండ శివరాత్రి తిరుణాల నాటికి పూర్తి చేస్తామని తెలిపారు, తొలుత కార్తీక్ సోమవారం సందర్భంగా దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు త్రికోటేశ్వర ఆలయ ఈవో ,కమిటీ సభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లో డైరెక్టర్లు ఎంపీపీ, జడ్పిటిసి, మండల కన్వీనర్, ఎంపీటీసీలు, సర్పంచులు మండల వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ



పెదకూరపాడు మేజర్‌న్యూస్: పెదకూరపాడు మండలం 75తాళ్లూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త మల్లాలక్ష్మారెడ్డి అనారోగ్యముతో గుంటూరులోని శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు లక్ష్మారెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. వైద్యాధికారులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట క్రోసూరు మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.



## వివిధ సామాజిక పెన్షన్లను పెంచాలి

### ఏపీ మహిళా సమాఖ్య డిమాండ్

చిలీకలూరిపేట, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లను రూ.2,750నుండి రూ. 6,వేలకు పెంచాలని, వికలాంగులు, విభిన్న ప్రతిభావంతుల రూ. 3వేలు పెన్షన్లను రూ 7వేలకు పెంచాలని ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల సోమవారం డిమాండ్ చేశారు. ఈ విషయమై తహాశీల్దార్ కార్యాలయం ఆందోళన నిర్వహించారు. అనంతరం డ్వీరీటీ తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులు తమ యావత్తు జీవితకాలాన్ని కుటుంబంకోసం, సంపద సృష్టి కోసం, సమాజాభివృద్ధికోసం అంతిమంగా దేశ ప్రయోజనాలకోసం తమ శక్తి సామర్థ్యాలను దారపోసి అలసిపోయి ఉంటారని తెలిపారు. వీరితో పలు జీవన రంగాలలో అలుపెరుగక శ్రమించిన ఈ కార్మిక, కర్షక, నిరుపేద, బడుగు బలహీన వర్గాల వారికి వృద్ధాప్యంలో గౌరవప్రదంగా జీవించడానికి తగినంతగా పెన్షన్ అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలపై ఉందన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్లు పొందుతున్న ప్రతి ఒక్కరికి రైళ్లలోనూ, బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ఇందుకు తగిన పాస్‌లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో దేవకిబాయి, పూసపాటి సామ్రాజ్యం, రాచపూడి శ్రీ లక్ష్మి, పార్వతి, పి వెంకాయమ్మ, ఏడు కొండలు, వెంకటేశ్వర్లు, కుసమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అనస్కాన్ నియామకం పట్ల హర్షం

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: నియోజకవర్గ గవర్నమెంట్ ఖాజీగా ముఫ్తీ అనస్కాన్ ను నియమితులయ్యారు. వీరి నియామకం పట్ల వైస్సార్సీపీ యువ నాయకులు, చిలకలూరిపేట నియోజకవర్గ బుత్ కన్వీనర్ విడదల వేణుగోపినాథ్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు విడదల వేణుగోపినాథ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ముస్లిం కమ్యూనిటీ హాల్ లో ఆదివారం ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుంగుఫు టోర్నమెంటుకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ విరాళం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: పట్టణములో సి.ఆర్. క్లబ్ లో నిర్వహిస్తున్న న్యూ షావోలిన్ కుంగ్-ఫూ అకాడమి వారు ప్రతి సంవత్సరం నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ జాతీయస్థాయి టోర్నమెంట్ కు జ్ఞానేశ్వర ఫౌండేషన్ సోమవారం 50 వేల రూపాయల విరాళం అందజేసింది. జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ భాషా, మానుకొండ శేషిరెడ్డి, విక్రమ్, యడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మైనింగ్ మాఫియాను కట్టడి చేయండి



నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేటలో జరుగుతున్న మైనింగ్ మాఫియాను కట్టడి చేయాలని టిడిపి నర్సరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ శివశంకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం చదలవాడ మాట్లాడుతూ నియోజక వర్గంలో రెవెన్యూ అధికారులు విధులు నిర్వహిస్తున్నారా లేదా అధికార పార్టీ మత్తులో నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ, ములకలూరు గ్రామంలో యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతుంటే రెవెన్యూ,మైనింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాత్రి,పగలు తేడా లేకుండా నియోజకవర్గంలో ములకలూరు, పెట్లూరివారి పాలెం, కోటప్పకొండ, విప్పర్లపల్లి, వడ్లమూడి వారి పాలెం, అన్నారం, పరగటిచర్ల తదితర గ్రామాల్లో యథేచ్ఛగా మట్టి కొట్టేస్తుంటే రెవిన్యూ,మైనింగ్ అధికారులు అటు వైపుగా కూడా ఎందుకు తొంగికూడా చూడటం లేదని ప్రశ్నించారు.అటు వైపుగా వెళ్లే సాహసం కూడా రెవిన్యూ, మైనింగ్ అధికారులు ఎందుకు చేయడం లేదు దీనిలో రెవిన్యూ, మైనింగ్ అధికారుల వాటాలు ఎంతో చెప్పాలన్నారు. నరసరావుపేట మండలం రెవెన్యూ పరిధిలో పుణ్యక్షేత్రమైన కోటప్పకొండలో కొల్లగొడుతున్న మట్టి మాఫియా నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కను సైగల్లో నడుస్తుందన్నారు.ఇంతగా గ్రావెల్ మాఫియా జరుగుతుంటే మండల రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో విచారించాలని అక్రమ మైనింగ్ మాఫియా దందా నిర్వహిస్తున్న నరసరావుపేట ఎమ్మెల్యే పై కూడా అధికారులు విచారణ చేపట్టాలని లేకుంటే ఆందోళన చేపడతామని తెలిపారు.అధికారులు ఒకటే గుర్తుపెట్టుకోవాలి అధికారం ఎవరి సొత్తు కాదు అధికార పార్టీకి మీరు తొత్తుగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో తగిన మూల్యం తప్పక చెల్లించుకోవాల్సిందిగా హెచ్చరించారు. ఈ మాఫియా నిర్వహిస్తున్న వైసిపి నాయకులు సహకరించిన అధికారులు పై తగిన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశామన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు మద్దుకూరి బ్రహ్మయ్య, చింతిరాల బాలు,చుక్కపల్లి చంద్రమౌళి, కొర్నెపాటి సంజీవరావు, జాకీర్ ఉన్నారు.

# తుఫాన్ వల్ల ఎలాంటి ప్రాణం నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో ఈ రోజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన విధంగా మిచాంగ్ తుఫాను వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరుగకుండా అన్ని భద్రతా చర్యలు చేపట్టాల్సి వుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం మధ్యాహ్నం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో మిచాంగ్ తుఫాను ప్రభావం వల్ల ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై తహశీల్దార్లు , యంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు , మండల ప్రత్యేక అధికారులు, ఆర్డిఓ గుంటూరు , సబ్ కలెక్టర్ తెనాలి తో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి తో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ వారి సూచనల మేరకు గుంటూరు జిల్లా కూడా వరద ప్రభావిత ప్రాంతంగా వుందని తెలిపారు. గుంటూరు జిల్లా తీర ప్రాంతంలో లేనప్పటికి భారీ నుండి అతి భారీ వర్షాలు సంభవించే ఆస్కారం వుందన్నారు. తుఫాను బాపట్ల తీరానికి తాకే అవకాశం వుందని, గాలులు గంటకు వంద కి.మీ వేగంతో వీచే అవకాశం వుందన్నారు. ఈ తుఫాను కారణంగా మనుషలకు, జంతువులకు ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకుండా అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కూలీ పోయే పరిస్థితుల్లో వున్న ఇళ్ళల్లో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నివాసం వుంటున్న వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలు ప్రవహించే ప్రాంతాల్లో అన్ని సురక్షిత చర్యలు చేపట్టాలన్నారు. ఆ ప్రాంతాల్లో హెచ్చ రిక ఫ్లెక్సీ లను ప్రదర్శించాలన్నారు. వరద ప్రవాహ సమయంలో మనుషులు గాని, జంతువులు గాని వాగులు, వంక లు దాటకుండా అక్కడ అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. బలమైన గాలుల వల్ల మున్సిపల్ ఏరియాలలో పెద్ద పెద్ద ప్రచార హెూర్డింగ్‌లు పడిపోయే ఆస్కా రం వున్నట్లైతే అక్కడ కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలన్నారు. ఈ తుఫాను సమయంలో ప్రసవా నికి చేరువలో వున్న మాతృమూర్తులను గుర్తించి వారిని సమీప ఆసుపత్రులలో సురక్షితంగా చేర్చి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలో విద్యుచ్ఛక్తి అంతరాయం లేకుండా ఉండేందుకు జనరేటర్లను సిద్దంగా వుంచాలన్నారు. విద్యుచ్ఛక్తి స్తంబాలు కూలిన వెంటనే పునరుద్దరణ పనులు చేపట్టి విద్యుచ్ఛక్తి సరఫరా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. గాలుల వలన రోడ్లపై చెట్లు పడినపుడు వాటిని తొలగించేందుకు అవస రమైన సామాగ్రిని సంబంధిత అధికారులు సిద్దంగా వుంచుకొని రోడ్డు ప్రయాణాలు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు గాను విద్యుచ్ఛక్తి, అగ్నిమాపక, పోలీస్, ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులతో టీములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే హైవే లలో ప్రయాణాలు సజావుగా జరిగేందుకు గాను మొబైల్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వరదల సందర్భంలో విష కీటకాల కాటుకు గురైన సందర్భంలో అందుకు సంబంధించిన మందులను కూడా సిద్ద పరచాలన్నారు. వర్షాల సమయంలో రైతులు పంటను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ అధికారులు రైతులకు వివరించాలన్నారు. వర్షాలు పడుతున్న కారణంగా వరి కోతలు చేయకుండా వుండేటట్లు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రభావం వల్ల ప్రజలకు ఇబ్బంది పరిస్థితులు ఏర్పడకుండా వారిని సురక్షిత ప్రాంతాలు లేదా పునరావాస కేంద్రాలలో చేర్చాలన్నారు. పునరావాస కేంద్రంలో త్రాగునీరు , ఆహారం , అవసరమైన మందులు, విద్యుచ్ఛక్తి, టాయిలెట్స్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. తుఫాను కారణంగా పట్టణ ప్రాంతాల్లోని పార్కులు, రిక్రియేషన్ ప్రాంతాలను మూసివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ తుఫాను సందర్భంలో ప్రజలు అనవసరంగా బయట తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు. మండలాధికారులు , మండల ప్రత్యేక అధికారులు తుఫాను ప్రభావం పూర్తిగా తొలగే వరకు మండల కేంద్రంలోనే అందుబాటులో వుండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తుఫాను వల్ల జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి తెలియజేయాలని, అలాగే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెం. 0863-2234014 కు సమాచారాన్ని అందించాలన్నారు. తుఫాను కారణంగా అధికారులు సిబ్బంది ఎవరికిని సెలవులు మంజూరు చేయరాదని ఆదేశించారు. తుఫాను కారణంగా సోమవారం నాడు స్కూళ్లకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలుపుతూ , వర్షాలు పడుతున్న కారణంగా మంగళవారం కూడా స్కూళ్లకు సెలవు ప్రకటించడంగ్ జరుగుతుందన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు సమన్వయంతో వారికిచ్చిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ కే.స్వాతి, డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపీయం లక్ష్మీ కుమారి డీఆర్డీఏ, జెడ్ పీ సిఈఓ జె. మోహన రావు, హౌసింగ్ పీడీ లు హరిహరనాథ్ , వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, డి యం అండ్ హెచ్ ఓ డా. శ్రావణ బాబు, ఇరిగేషన్ ఎస్.ఈ ఉమామహేశ్వర రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈ సురేశ్, పంచాయితీ రాజ్ ఎస్.ఈ గుర్రం బ్రహ్మయ్య, ఆర్ అండ్ బి ఎస్. ఈ శ్రీనివాస మూర్తి, పశు సంవర్ధక శాఖ జె.డి వెంకటేశ్వర్లు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష

పెదకాకాని మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా పెదకాకాని పోలీసు స్టేషన్ పరిధిలో గత సంవత్సరం అనగా 5-12-2022 వ తేదీన సంచలనం కలిగించిన 3వ సంవత్సరం డెంటల్ డాక్టర్ కోర్సు చేస్తున్న తపస్వి అనే స్టూడెంట్ హత్య కేసులో నిందితుడికి Life కఠిన కారాగార జైలు శిక్ష మరియు రూ.6000/- జరిమానాను గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి గారు విధించినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ శ్రీ ఆరిఫ్ హఫీజ్ ఐపిఎస్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెదకాకాని పోలీసు స్టేషన్ పరిధిలో గత సంవత్సరం అనగా 5-12-2022వ తేదీన సంచలనం సృష్టించిన 3వ సంవత్సరం చదువుతున్న డెంటల్ డాక్టర్ కోర్సు చేస్తున్న తపస్వి అనే స్టూడెంట్ ను మన్నే జ్ఞానేశ్వర్ కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలానికి చెందిన మన్నే జ్ఞానేశ్వర్ అనే వ్యక్తి దారణంగా హత్య చేసి అక్కడినుంచి పారిపోయాడు. ఆవిషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ వెంటనే హత్య జరిగిన తీరును పరిశీలించి, కేసు దర్యాప్తు అధికారికి పలు సూచనలు మరియు నేరానికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని, కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని దర్యాప్తు అధికారిని ఆదేశించారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేందుకుగాను ప్రాధాన్యత కేసుల జాబితాలో చేర్చి, కేసు దర్యాప్తు పూర్తి చేసి సంవత్సరం లోపు ప్రాసిక్యూషన్ తరుపున వాదనలు వినిపించి త్వరతిగతిన కేసులో ముద్దాయి కి శిక్ష పడేలా చేసామన్నారు పెదకాకాని పోలీసు స్టేషన్ Cr No 589/2022 u/s452,342 302, ఐ.పి.సి( SC No 375/2023) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి ముద్దాయి పై అభియోగ పత్రాలు కోర్టు నందు సమర్పించి నేరం రుజువు కావడంతో ముద్దాయి కి జీవత కాలం కఠిన కారాగార శిక్ష మరియు 6000/ రూపాయలు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు అధికారి అయిన పెదకాకాని సిఐ సురేష్ బాబు దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.ఈ కేసులో పోలీసువారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు గా ఎండి సుల్తాన్ సిరాజుద్దీ ప్రాసిక్యూషన్ తరుపున వాదనలు వినిపించగా, పెదకాకాని పోలీసులు మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చారన్నారు. నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ శ్రీ ఆరిఫ్ హఫీజ్ ఐపిఎస్ అభినందించారు.

# కార్తీక సోమవారము శివాలయంలో భక్తుల సందడి



పెదకాకాని మేజర్ న్యూస్ : కార్తీకమాస 3వ సోమవారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు నిర్వహించినారు. అనంతరము శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. వర్షభావము అయినప్పటికి భక్తులకు ఏ విధమ్యెన అసౌకర్యములు కలుగకుండ ఆలయ సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, సభ్యులు భక్తులకు దగ్గరుండి పర్యవేక్షించినారు. ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు.ఆలయ శానిటేషన్ విషయమ్కై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. తుఫాను ప్రభావము వలన భక్తుల సౌకర్యార్ధము ఉదయం గం.10.00ల నుండే భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఆలయ ప్రాంగణములో అధిక సంఖ్యలో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు.

# తుఫాన్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి : కత్తెర సురేష్ కుమార్



తాడికొండ మేజర్ న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫానుగా మారిన నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ సూచించారు తుఫాను తీరం దాటే సమయంలో ఈదురు గాలులు వర్షాలు అధికంగా ఉంటాయని ప్రజలు ముందుగానే ఆహార పదార్థాలు మందులు దగ్గర ఉంచుకోవాలని సూచించారు నష్టం జరిగితే ఆదుకోవడానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వంసిద్ధంగా ఉందని ప్రకటించారు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు తుఫాను కారణంగా నష్టపోయిన ఇళ్లకు పరిహారం కూడా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు ముందు జాగ్రత్త చర్యగా లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వయంత్రాంగం చర్యలు తీసుకుందని వెల్లడించారు ఎప్పటికప్పుడు పరిస్థితిని అధికారులు సమీక్షిస్తున్నారని చెప్పారు తుఫాను సమయంలో ప్రజలు బయటకు రావద్దని జాగ్రత్తగా ఉండాలని సురేష్ కుమార్ సూచించారు.

# వార్డు మెంబర్ నుంచి ముఖ్యమంత్రి ఘనుడు రోశయ్య



తెనాలి,మేజర్ న్యూస్ : వార్డు మెంబర్ స్థాయి నుంచి ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రిగా చేసిన కొణిజేటి రోశయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 2వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాంబశివుడు మాట్లాడుతూ తెనాలి ప్రాంతానికి రోశయ్య వన్నె తెచ్చారని ఆయన జీవితాన్ని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.వార్డు మెంబర్ నుంచి ముఖ్యమంత్రి అయిన ఎక్కడ గర్వమనేది ఆయనకు తెలియదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నూరు నాగసూర్య శశిధర్,మండల అధ్యక్షులు కర్లపూడి బుల్లియ్య,మాదాల పూర్ణచంద్రరావు,పెనుగొండ శివకుమార్, భీమా రమేష్,పి.స్టీవెన్ బాబు,వై.శంకరరావు,షేక్ మాబు,కె. కోటేశ్వరరావు, ఎస్.సుబ్బారావు, కె.వీరాస్వామీ,బి.శ్రీను,ఎన్. మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన సిఐలు,ఎస్.ఐ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇద్దరు సిఐలు, ఒక ఎస్.ఐ జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ పరిధి అరండల్ పేట సీఐ వెంకటేశ్వర రెడ్డి, నగరంపాలెం సిఐ మల్లికార్జున, అలానే నిజాంపట్నం పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై గుంటూరు వచ్చి ట్రాఫిక్ ఎస్ఐ గా నియమితులైన కే ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందించారు. కార్యక్రమంలో ఎస్.బి ఇన్చార్జి డిఎస్పి బాలసుందరరావు, ఎస్బి సిఐ శ్రీనివాస్ రావు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.